నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | ఏప్రిల్ 29, 2024 | www.navatelangana.com

నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

నీటి సరఫరా లో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వరంగల్ అండర్ రైల్వే జోన్ ప్రాంతంలో ధర్మసాగర్ 60ఎంఎల్డి ద్వారా జరిగే నీటి సరఫరాలో ఇటీవల అవాంతరాలు ఏర్పడిన నేపథ్యంలో ఆదివారం కమీషనర్ అశ్విని తానాజీ వాఖేడే బల్దియా ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి రైల్వే ప్రాంతాలైన రాంపూర్, భటుపల్లి, నుండి ధర్మసాగర్ వరకు పైపులైన్, ఫ్లో



మీటర్స్, ఎయిర్ వాల్వులను కమీషనర్ పరిశీలిస్తూ, అవసమైన చోట మరమ్మత్తులు, కొత్త ఫ్లో మీటర్లు అమర్చి, లోపాలను సరి చేయించి రాంపూర్, బట్టుపల్లి ప్రాంతాల్లో నీటి సరఫరాను పునరుద్ధరణ చేయించారు. వేసవి దష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిడబ్ల్యూ ఎంసీ వ్యాప్తంగా అన్ని డివిజన్లలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా యుద్ధప్రాతిపదికన లీకేజీలు అరికట్టడం తదితర చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్ ను కమిషనర్ పరిశీలించి నిర్వహణ తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ రాజయ్య, పబ్లిక్ హెల్త్ ఈఈ రాజ్ కుమార్, డిఈ సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



శ్రామికుల త్యాగాల ఫలితమే మేడే

నవతెలంగాణ-చెన్నారావుపేట

శ్రమకు తగ్గ ఫలితం కోసం, కార్మికుల హక్కుల కోసం ఎత్తిన జెండా దించకుండా పోరాడిన శ్రామికుల త్యాగాలకే గుర్తు మే డే అని వరంగల్ జిల్లా ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ గుంపల్లి మునీశ్వర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మండల అధ్యక్షుడు ఏ, సాంబయ్య అధ్యక్షతన జరిగిన ఏఐటీయూసీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ టెక్నాలజీ ఎంత పెరిగినా మానవ శ్రమ లేనిదే ఏది ఇంచు కూడా కదలదని, అలాంటి మానవ శక్తికి గుర్తింపు తెచ్చిపెట్టిన మహత్తరమైన దినం మేడే అన్నారు. బీడీలు చుట్టినా, ఫ్యాక్టరీలు నడిపించినా శ్రామికుల రెక్కల కష్టంతోనే సాధ్యమవుతుందన్నారు. కార్మికుల కష్టానికి ఫలితంగా గుర్తింపు తీసుకువచ్చిన మహోన్నత ఉద్యమాల ఫలితమే మేడే అన్నారు. ఈ దినాన్ని కార్మికులంతా ఉత్సాహంగా జరుపుకొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బిఐ సీఎంయు జిల్లా కార్యదర్శి అక్క పెళ రమేష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు జి బికపతి, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు ఎన్ సంపత్, ఎండి భాష, వల్ల సదానందం, సుంకరి సతీష్, ధోనికల భార్గవ్ పాల్గొన్నారు.



కడియం కావ్య గెలుపు ఖాయం

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయమని మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని కల్లెడ ఎంపీటీసీ క్లస్టర్ పరిధిలో ఐదు బూత్ కమిటీల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదల పక్షాన నిలిచి పలు సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలు పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించి కడియం కావ్య గెలుపు కోసం కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోల్ల రమేష్, నాయకులు సైదులు వడ్లకొండ రమేష్, ఎన్నమనేని వెంకటేశ్వరరావు,మెడగాని యాకయ్య, నీలం శ్రీనివాస్, బొంపెల్లి చెన్నారావు, జిల్లా కుమార్, ప్రసాద్, తిరుపతి పాల్గొన్నారు.

పలు క్లస్టర్లలో మండల కాంగ్రెస్ సమీక్షలు

మండలంలోని బూరుగుమల్ల, మంగ్యా తండా, ముంజాలకుంట తండా, దౌలత్‌నగర్ ఎంపిటిసి క్లస్టర్ల పరిధిలో చెరుకొమ్ము తండా, ఇస్లావతండా ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు ముఖ్య నాయకులు తో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో బడుగు వర్గాలకు సంక్షేమ పథకాల అమలు గురించి తెలియజేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మెంబర్ ఎండి సర్వర్ గ్రామపార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, తిరుపతి నాయక్, కొత్తల వెంకన్న బాబు, బద్రు, మహిళా ఉపాధ్యక్షురాలు సావిత్రి, సీనియర్ నాయకులు కత్తుల ఐలయ్య, దండపల్లి సైదులు పాల్గొన్నారు.



కేసీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆదివారం హనుమకొండ చౌరస్తాలో తలపెట్టిన రోడ్ షోకు గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. రోడ్ షోకు తరలివెళ్లిన వాహనాలను ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్ జెండాకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి సుధీర్‌కుమార్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పసులది మల్లయ్య, కొంగర సుదర్శన్, గంద్రతి భాస్కర్,, పస్తం యాదగిరి, రాజా పోషాలు, కొత్తపెల్లి యాదగిరి, కట్ల నాగరాజు అశోక చారి సాంబయ్య, ఆకుల రవీందర్,అంబాల సత్యం, పల్లెపాటి రమేష్ రెడ్డి, పున్నం ప్రభాకర్, ఆడెపు అశోక్, సంతోష్ కుమార్, కేతిరి సమ్మక్క, ఆకుల వనజ ఎండీ యాకూబీ, నేరెళ్ల సరోజన పాల్గొన్నారు.

కేయూ దూరవిద్య పీజీ ఫైనల్ కోర్సు ఫీజు మే నెల 24 గడువు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య పి.జి ఫైనల్ ఇయర్ విద్యార్థులు తమ కోర్స్ ఫీజులను మే నెల 24 వరకు చెల్లించాలని సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం నోటీసు విడుదల చేశారు. కోర్స్ ఫీజులో పరీక్షా ఫీజు కూడా కలిసి ఉంటుందని, మొదటి సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు ఫైనల్ ఇయర్ ఫీజును చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలు కోసం 0870-2461480, 2461490లలో సంప్రదించవచ్చు అని నోటీసులో పేర్కొన్నారు.

అక్రమ వెంచర్లపై చర్యలు శూన్యం

-వ్యవసాయ భూముల్లో ప్లాట్లు
-అనుమతి లేకుండానే విక్రయాలు
-చూసీచూడనట్టు అధికారులు



నవతెలంగాణ-ఖానాపురం

వ్యవసాయ భూములను నివాస ప్రాంతాలుగా మార్చి నిబంధనలు ఉల్లంఘించి భూమిని ప్లాట్లుగా విభజించి కనీలు పాతి అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి అక్రమార్కులు అమ్మకానికి పెడుతున్నారు. వెంచర్ యజమానులు కోట్లు కూడబెట్టాలనే అత్యాశతో రియల్ ఎస్టేట్ దందాని ఎంచుకొని అక్రమ వెంచర్లు వేస్తూ అమాయక ప్రజలకు ప్లాట్లు అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ఖానాపురం నుండి నర్సంపేటకు వెళ్లే జాతీయ రహదారి 365 రోడ్డుకి కూసుంత దూరంలో తుంగబంధం కాల్వకు ఆనుకొని ఉన్న సుమారు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిని ప్లాట్లుగా విభజించి కనీలు పాతి వెంచర్ వేశారు.. కానీ సదరు వెంచర్ యజమానులు రెవెన్యూ శాఖ నుండి సర్వేనెంబర్ 224,225,226,227 గల భూమికి నాలా తీసుకొని వ్యవసాయేతర భూమిగా మార్చుకొని, గ్రామ పంచాయతీ నుండి, డిటిసిపి నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ వెంచర్ ఏర్పాటు చేశారనేది సమాచారం. కండ్లముందే అధికారులకు కనిలిపిస్తున్నప్పటికీ వారు చోద్యం చూస్తూ వారికి అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వెంచర్లు వేసి అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని ప్లాట్లు అమ్ముతున్నారని మండలంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంచర్ చుట్టూరా తుంగబంధం, నీటిపారుదల పిల్ల కాలువలు సైతం ఆక్రమనకు గురైనట్లు సమాచారం. నీటిపారుదల శాఖ ఇంజనీర్లు సైతం వెంచర్ వైపు కన్నెత్తి చూసిన దాఖలు లేవు. అధికారులు నిత్యం తిరిగే ఈ ప్రాంతంలోనే అక్రమంగా వెంచర్ వేసి ప్లాట్లు అమ్మకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి అనుమతి లేని వెంచర్‌ను పరిశీలించి రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

రమేష్ (నీటిపారుదల శాఖ డీఈ)



తుంగబంధం కల్వకు అనుకొని వెంచర్ వేశారని మాకు సమాచారం వచ్చింది. వెంచర్‌ను పరిశీలించి తుంగ బంధం కాల్వకు సంబంధించి భూమి ఆక్రమణకు గురి కాకుండా తగు చర్యలు తీసుకుంటాం.

జీపీ నుంచి నోటీసులు అందించాం : సట్ల సుప్రజ (పంచాయతీ కార్యదర్శి)



అక్రమ వెంచర్‌పై సమాచారం అందడంతో సంబంధిత యజ మానులకు నోటీసులు అందించాం. వారి నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో పలుమార్లు హద్దులు తొల గించాం.కానీ సంబంధిత యజమానులు తిరిగి హద్దురాళ్లు పాతుతున్నారు. ఉన్నతాధికారులతో చర్చించి తగు చర్యలు చేపడతాం.

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్‌సింగా



నవతెలంగాణ-వరంగల్

లోకసభ ఎన్నికల నేపద్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల వ్యయ పరిశీ లకులు ధీరజ్ సింగా పేర్కొన్నారు.ఆదివారం ఆయన 107వర్ధన్నపేట అసంబ్లీ సెగ్మెంట్ పరిధి నెక్కొండ మండలంలోని చింతనెక్కొండ చెక్‌పోస్టును ఆకస్మికంగా సందర్శించి స్టాటిక్ సర్వేలేన్స్ టీం నిర్వహణను, రికార్డులను పరిశీలించారు. వాహన రాకపోకలు గమనించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిం చాల న్నారు. అప్రమత్తతో చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించాలని సూచించారు. సిబ్బంది పనితీరు ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రలోభాల కు గురి చేసే చర్యలను అరికట్టేందుకు, అక్రమమద్యం, నగదు సరఫరా కాకుండా పటిష్టంగా నిఘా పెట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాల న్నారు. సహా య వ్యయ అధికారి నాగ నారాయణ, స్టాటిక్ సర్వేలేన్స్ టీం సభ్యులు, ఎల్ఓ నయీం ఉన్నారు.

మాధన్నపేట చెరువు నుంచి పొలాలకు ఎత్తిపోత

నవతెలంగాణ-నర్సంపేట

మాధన్నపేట చెరువు నుంచి మోటార్‌లతో ఎత్తిపోతలతో పంట పొలాలకు సాగు నీరందిస్తున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల బందం ఆయకట్టు రైతులతో కలిసి మాధన్నపేట చెరువు వద్ద ఏర్పాటు చేసిన 50 హెచ్‌పీ 5మోటార్ల పనితీరును పరిశీలించారు. మాధన్నపేట ఆయకట్టు రైతులతో కలిసి చివర ఆయకట్టు వరకు నీటిని అందించడం కోసం సుమారు 4గంటలుగా కాలువ వెంబడి ఉన్న వివిధ బుర్రలను పరిశీలించి వథాగా పోతున్న కొన్ని బుర్రలను కడుతూ చివరి వరకు నీరు వాడుకోవాలని సూచించారు. చెరువు దగ్గర ఉన్న రైతులను చివరఆయకట్టు వరకు ఉన్న రైతులను సమన్వయం చేస్తూ అందరూ కూడా కలిసి కట్టుగా నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ , మాజీ మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ చింతల సాంబరెడ్డి ,ఓబీసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మేరుగు



సాంబయ్య, మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, కాంగ్రెస్ మండల నాయకులు అదిరెడ్డి నాడేం నాగేష్ మండల కార్యదర్శి శ్యామ్ 14 వ డివిజన్ ఇంచార్జి రామోజు మురళి రైతులు నాడేం సారంగం నర్సయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్య వైఖరిలో నేషనల్ హైవే అధికారులు

-నాణ్యతా లోపంతో సైడ్ డ్రైన్ల నిర్మాణం
-రోజులు గడుస్తున్నా చెట్ల కొమ్మలను తొలగించని వైనం

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలో నిర్మించిన జాతీయ రహదారి 365కి ఆనుకొని ఇరుపక్కల నేషనల్ హైవే అధికారులు నాణ్యతా లోపంతో నిర్మించిన సైడ్ డ్రైన్లు అనతికాలంలోనే కంగిపోయి ప్రజలకు, వాహనదారులకు ప్రమాదంగా మారాయి. నెలలు గడుస్తున్నా సైడ్ డ్రైన్‌ల పునర్నిర్మాణం చేపట్టకపోవడం నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు అద్దంగా మారింది. పలుమార్లు మండల ప్రజలు అధికారులకు సమాచారం అందించినప్పటికీ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని,రోజులు గడుస్తున్న సమస్య పరిష్కార చర్యలు చేపట్టలేదని వాపోయారు. రానున్న వర్షాకాలంలోకంగిపోయిన, మట్టితో మూసుకుపోయిన సైడ్ డ్రైన్లు నీటి నిల్వగా ఏర్పడి ప్రజలకు ప్రమాదకరంగా మారే అవకాశాలు లేకపోలేదు. సైడ్ డ్రైన్‌ల నుండి వర్షపు నీరు సక్రమంగా ప్రవహించక నిల్వ ఉండి ప్రజలు అనారోగ్య బారినపడే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా విద్యుత్ అధికారులు కరెంటు సరఫరా తీగలకు రహదారి పక్కన పెంచిన చెట్లు అడ్డుగా



ఉండడంతో తాత్కాలిక సిబ్బందితో తొలగించారు. కానీ తొలగించిన చెట్ల కొమ్మలను మాత్రం రహదారిపై వదిలేశారు. దాని వల్ల రాత్రి రహదారిపై ప్రయాణించే ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. నేషనల్ హైవే అధికారులు స్పందించి వెంటనే రహదారి పక్కన నరికి వదిలేసిన చెట్ల కొమ్మలను తొలగించి, కుంగిపోయిన సైడ్‌డ్రైన్‌ల మరమ్మత్తులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కలెక్టరేట్‌లో నేటి ప్రజావాణి రద్దు

వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది పార్లమెంట్ ఎన్నికల విధు ల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యా దులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూ డదని కలెక్టర్ ఒక ప్రకటన లో కోరారు.

బల్దియాలో ప్రజావాణి రద్దు

మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే

నవతెలంగాణ-వరంగల్

బల్దియా ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం రద్దు చేస్తున్నట్లు కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే నేడొక ప్రకటనలో తెలిపారు.లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యా దులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రావద్దని కమిషనర్ కోరారు.



ఉద్యోగులు అందరి మన్ననలు పొందాలి

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించి ఆదర్శంగా నిలుస్తూ అందరి మన్ననలు పొందాలను పీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని చింతనెక్కొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జడల చంద్రశేఖరం ఉద్యోగ విరమణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రశేఖరం వత్తిపరంగా విద్యార్థులకు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడుతూ లోకసభ ఎన్నికల అనంతరం 39శాతం ఫిట్మెంట్, ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్, 398 ఉపాధ్యాయులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇప్పిస్తామని, ఇతర అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు రవిందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, మాజీ ప్రధాన కార్యదర్శి పట్టాభి, హన్మకొండ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, మండల విద్యాధికార చదువుల సత్యనారాయణ రావు, నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి, మండల అధ్యక్షుడు భూక్యా రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్, రాజగోవింద్ చింతనెక్కొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ కాశిబుగ్గ

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని వరంగల్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ లోని బాలాజీ నగర్ జంక్షన్ వద్ద బిజెపి పార్టీ కార్యాలయాన్ని పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 14వ డివిజన్ లోని వివిధ పార్టీల నుండి భారీ సంఖ్యలో బిజెపిలో చేరగా వారికి ఆరూరి రమేష్, ఎర్రవెల్లి ప్రదీప్ రావులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, తదితర హామీలను నెరవేర్చే గాక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదన్నారు. డివిజన్ అధ్యక్షుడు కొత్తకొండ రాజు, సీనియర్ నాయకుడు ముడుసు నరసింహా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి బన్న ప్రభాకర్, సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, బండి సాంబయ్య, దండు చక్రపాణి, దామెర సదానందం, దామెర అశోక్, సౌరం రాజు, కన్నెబోయిన మాధవి, మహంకాళి సునీల్, సుధాకర్, దేవేందర్, కుమార్, వీరస్వామి, బిక్షపతి, సరస్వతి, సమ్మయ్య, సుభాష్, యాకస్వామి, శ్రీనివాస్, రాజు, కుమార్, చిరంజీవి, శ్రీను, రేణుక, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా అంతారాయానికి సహకరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మిషన్ భగీరథ ధర్మసాగర్ నీటిశుద్ధి కేంద్రంలో సాధారణ నిర్వహణ పనులు చేపట్టడంలో భాగంగా నేడు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎల్ఎండి ధర్మసాగర్ సెగ్మెంట్లోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ధర్మసాగర్, హసన్పర్తి, వేలేరు, జఫర్ ఘడ్, ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతున్న కారణంగా అందరు సహకరించాలని ఎంపిడిఓ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.



గర్భగుడి దర్వాజ ప్రతిష్టాపన

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణ పనులను దాతల సహాయ సహకారాలతో ప్రారంభించారు. ఇదే గ్రామానికి చెందిన కీసరి సాంబరాజు-అపర్ణ దంపతులు సహాయ సహకారాలతో గర్భగుడి దర్వాజను ఆదివారం బహుకరించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో పూజించి ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో దాతలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అపూర్వం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2008-2009 బ్యాచ్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వంగా సాగింది. జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసు కున్న విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసు కున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయులుగా శ్రీధర్, రామ్మూర్తి, సత్యనారాయణ, నజరుద్దీన్, ఉదయ్ కుమార్, శ్రీనివాసరావు, గీత, ఈరియా, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 15సంవత్సరాల తర్వాత విద్యార్థులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు సలీం, రాము, రాజేష్, శ్వేత, జ్యోతి, ప్రియదర్శిని తదితరులున్నారు.



గ్రామీణ వైద్యుల సమస్యలపై ఎమ్మెల్యే రేవూరికి వినతి

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రేవూరి

నవ తెలంగాణ-నడికూడ

రాష్ట్రంలో ఇటీవల ఆర్ఎంపీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి - పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నడికూడ మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి నివాసంలో కలిసి ఆర్ఎంపీలపై దాడులను నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ స్థానిక హనుమకొండ జిల్లా డిఎంహెచ్ఓకి ఫోన్ చేసి వివరాలు కనుక్కొని దీనిపై పూర్తిస్థాయిలో నివేదిక తనకు అందజేయాలని ఆదేశించారు. గ్రామీణ వైద్యులపై దాడులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు ప్రథమ చికిత్స చేసి ప్రజల ప్రాణాలు కాపాడేది స్థానిక గ్రామీణ వైద్యులేనని గుర్తు చేశారు. ఆర్ఎంపీల ప్రథమ చికిత్స ప్రజలకు ఎంతగానో అవసరమని అన్నారు. వీలైనంత వరకు ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్ఎంపీల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడివెండి రమేష్, కోశాధికారి కర్రు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, ఉపాధ్యక్షుడు సిహెచ్. శ్రీనివాస్, కోశాధికారి మార్త సురేష్, సలహాదారుడు కుసుమ శోభన్ బాబు, సంఘ సభ్యులు, మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎంపిలు, పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ సమావేశ మందిరంలో ఆదివారం మహాత్మగాంధీ విద్యాలయం ఎస్ఎస్ సీ 1998-99 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. పదో తరగతి పూర్తి అయి నేటికీ 25ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా వివిధ ప్రాంతాలలో వివిధ రంగాలలో స్థిరపడిన విద్యార్థులు ఒక్కచోట చేరి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు కేదాసి వెంకటేశ్వర్లు, ఆడేపు వేణుగోపాల్, మారేం నరేందర్, కందుకూరి సంతోష్, దాడి సుధాకర్, అరుణ, కరుణశ్రీ, విద్యార్థులు కోడెల రాజు, అన్నారపు అశోక్, కనుకుంట్ల మనోహర్, గరిగె శ్రీనివాస్, క్రాంతి, సతీష్, కిషోర్, హరీకృష్ణ, రాధిక, నిర్మల, కవిత, మమత, జయ అటెండర్ రాజు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నేరేడుపల్లె గ్రామానికి చెందిన దామెర చేరాలు గుండెపోటుతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. అతనితో పాటు 1986 - 87 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 10,116 నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జనగాం సత్యనారాయణ, కటకం జనార్ధన్, గాజుల రవి, పొన్నం రమేష్, కర్రు రవికుమార్, జనార్ధన్, ప్రసాద్, శ్రీనివాస్, కష్టారావు, రమేష్, రాజిరెడ్డి, శంకరయ్య, మహేందర్, గోవర్ధన్ పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రచారం

నవతెలంగాణ-ధర్మసాగర్

ఎస్సీ వర్గీకరణ బీజేపీతోనే సాధ్యమవుతుందని ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ధర్మపురం గ్రామంలో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగపల్లిలోకి వెళ్లి వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం గడపగడపకు తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ బీజేపీతోనే సాధ్యమైతుందని, అందుకు నిదర్శనం మొన్న హైదరాబాదులో జరిగిన విశ్వరూప మహాసభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రధాన పార్టీలకు 'హామీల అమలు' గ్రహణం


గండాల సుడిగుండంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్
ఊపందుకున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారం
వరంగల్ ఎంపీ స్థానంలో త్రిముఖ పోటీలో నెగ్గేదెవరో..?

నవతెలంగాణ-హన్మకొండ

పార్లమెంట్ ఎన్నికలు మరో 15రోజుల్లోనే జరగబోతున్నాయి. వరంగల్ పార్లమెంట్ పరిధిలో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల ఖరారు పూర్తయింది. ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీల కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు ప్రచార రంగంలో దూసుకుపోతున్నారు. మూడు ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్ పార్టీ నుండి ఆ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ నుండి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిజెపి నుండి త్రిపుర రాష్ట్ర ముఖ్యమంత్రి తదితరులు వరంగల్‌లో తొలి దఫా ప్రచారం పూర్తయింది. ఇక కేవలం ఎన్నికలు మరో 15 రోజులు ఉండడంతో వరంగల్ పార్లమెంటు స్థానానికి జరిగే త్రిముఖ పోటీలో గెలిచేది ఎవరో కొద్ది రోజుల్లోనే తేలుతుంది. అయితే ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీ అభ్యర్థులకు మూడు గండాలు (సమస్యలు) వారిని వెంటాడుతున్నాయి.

కాంగ్రెస్‌కు ఆరు గ్యారెంటీల గండం..

రాష్ట్రంలో పదేండ్ల నిరీక్షణ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలు ఆరు గ్యారెంటీల బెంగ పట్టుకుంది. గత డిసెంబర్ 7వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి తన మొదటి ప్రసంగంలోనే వంద రోజుల్లో ఆరు గారెంటీలతోపాటు రైతులకు రుణమాఫీ రెండు లక్షల రుణమాఫీ కూడా చేస్తానని హామీ ఇచ్చారు. కానీ ఆరు గారెంటీలలో 5అమలు చేస్తున్నామని మరో గ్యారెంటీ కూడా పూర్తి చేస్తామని,



ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ కూడా పూర్తి చేస్తామని దేవుళ్ల మీద ప్రమాణం కూడా చేస్తుండడంతో ప్రజలలో ఆరు గ్యారంటీలలో ఎంత వ్యతిరేకత ఉందో రేవంత్ ప్రభుత్వం గ్రహించే ఉంటుంది. అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని, ఆరు గ్యారెంటీలే కావని అందులో 13 హామీలు ఉన్నాయని, అందులో ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ హామీ కూడా అమలు కావడం లేదని ప్రధాన హామీలైన మహిళకు నెలకు రూ.2500ల ఆర్థిక సహాయం, ఏటా రైతులకు ఎకరానికి రూ.15వేలు పెట్టుబడి, కౌలు రైతులకు ఎకరానికి 15వేల పెట్టుబడి, ఇల్లు లేని పేదలకు రూ.5లక్షల ఆర్థిక సహాయం, విద్యార్థులకు రూ.5లక్షల విద్య భరోసా కార్డుతో పాటు డిసెంబర్ 9న రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదని, కాబట్టి ప్రజలు ఓట్లు ఎలా ఇస్తారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే నియోజకవర్గంలో మెజారిటీ స్థానాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉండటం, వారి మద్దతుతో గెలుస్తామనే దీమాలో ఉన్నారు.

బీఆర్ఎస్‌కు గత ఎన్నికల ఓటమి భయం..

గత రెండు పర్యాయాలు రాష్ట్రంలో ఏకచత్రాధిపత్యంగా పరిపాలించి మూడో సారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ సాధిస్తామనే ధీమాతో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి గత అసెంబ్లీ ఎన్నికల ఓటమి జీర్ణించుకోలేకపోతోంది. ఎన్నికల అనంతరం ఆ పార్టీ నుండి అనేక మంది నాయకులు వెళ్లిపోతుండడంతో అసలు పార్టీ ఉంటుందా లేదా అనే భయం పార్టీ నాయకులకు పట్టుకుంది. ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో గౌరవప్రదమైన సీట్లు రాలేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా బలహీన పడుతుందటంలో ఎలాంటి సందేహం లేదు. కడియం శ్రీహరి తన కూతురుకు టికెట్ కేటాయించిన పార్టీని మోసం చేసి కాంగ్రెస్ పార్టీకి పోవడంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి సానుభూతి పెరిగి గెలుస్తాడని ఆశతో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం చేస్తుంది.

బీజేపీకి విభజన హామీల భయం...

కేంద్రంలో గత పదేండ్లుగా అధికారంలో ఉంటూ అనేక రాష్ట్రాలలో తన ప్రాబల్యాన్ని చాటుకుంటున్న బీజేపీ ఈసారి తెలంగాణలో ఎలాగైనా పట్టు సాధించాలని తీవ్ర ప్రయత్నం చేస్తుంది. అయితే బీజేపీకి వరంగల్ పార్లమెంటు స్థానంలో విభజన హామీలు నెరవేర్చకపోవడంతో పాటు నియోజకవర్గంలో ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవకపోవడం, సరైన క్యాడర్ లేకపోవడంతో కేవలం అభ్యర్థి బలం, మోడీ చరిష్మాతో ఎలాగైనా గెలవాలని తీవ్ర ప్రయత్నం చేస్తుంది.

కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

కార్యకర్తల అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ హౌజుబుజుర్గు, నీరుకుళ్ల, పెంచికలపేట, కామారం, పెద్దాపురం, అక్కంపేట, తదితర గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ పార్టీలు, బూత్ కమిటీల కార్యకర్తల విస్తతస్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ ఒకే లెక్క 14పక్క అనే నినాదంతో ప్రతి కార్యకర్త ఎన్నికల్లో కష్టపడి పని చేసి కడియం కావ్యకు మండలం నుండి పదివేలపైచిలుకు భారీ మెజారిటీ అందించాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ కార్యకర్తను తాను ఎప్పుడు మర్చిపోనని, వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జూన్ 4న కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గ్రామాల వారీగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన మెజారిటీని వివరించి అంతకు రెట్టింపు మెజార్టీ తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలకు సేవ



చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ పని అయిపోయిందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రకాష్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, ఉడుత మహేందర్ పాల్గొన్నారు.

సామల మల్లేశం మృతి కార్మిక లోకానికి తీరని లోటు

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెంకట్రాములు

నవతెలంగాణ- హన్మకొండ

సిరిసిల్ల వాస్తవ్యులు ప్రముఖ కార్మిక నాయ కులు సిపిఐ సీనియర్ నేత సామల మల్లేశం మృతి కార్మికోద్యమానికి తీరని లోటని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాటి పాముల వెంకట్రాములు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చేనేత కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలను నిర్వ హించారని ఆయన సేవలను గుర్తు చేసు కున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి బీడీ కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సిరిసిల్లలో నేతన్నల చైతన్యపరిచి లాల్ బావుటా చేనేత, పవర్లూమ్ కార్మిక సంఘాన్ని నిర్మాణం చేసి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన మల్లేశం సేవలు మరువరానివన్నారు. జీవితాంతం కార్మికుల ప్రయోజనాల కోసం అంకితభావంతో కృషి చేసిన మల్లేశం మృతి పట్ల వెంకట్రాములు ప్రగాఢ సంతాపంవ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.





కాంగ్రెస్‌లో ఇద్దరు మాజీ సర్పంచ్‌లు చేరిక

నవతెలంగాణ దామెర

దామెర మండలంలోని ఊరుగొండకు చెందిన ఇద్దరు మాజీ సర్పంచ్లు బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్లో చేరారు. మాజీ సర్పంచ్ మల్లాడి రాజిరెడ్డి, జక్కుల రాణి రవీందర్‌లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు మరో వంద మంది వరకు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్యం ప్రకాష్‌రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, గుడిపాటి శ్రీధర్ రెడ్డి ,బీరం సుధాకర్ రెడ్డి ,జన్ను మల్లయ్య రామచందర్, నల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమా మాత దీవెనలు ప్రతి ఒక్కరికి అవసరం

నవతెలంగాణ-ధర్మసాగర్

ఫాతిమా మాత తల్లి దీవెనలు ప్రతి ఒక్కరికి అవసరమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని తాటికాయల గ్రామంలో ఫాతిమా మాత దేవాలయ ప్రతిష్ఠోత్సవానికి వరంగల్ మేత్రాణులు బిషప్ ఉడుముల బాల, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పరిశుద్ధ ఫాతిమా మాత దేవాలయ ప్రతిష్ఠోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రతి మనిషికి కష్టాలు నష్టాలు ఉంటాయని, అలాంటి సమయంలో మనస్ఫూర్తిగా ఆధ్యాత్మికతతో మనసును లగ్నం చేసి దేవాలయంలో ప్రార్థనలు చేస్తే మనశ్శాంతి దొరుకుతుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పార్లమెంట్ ఎన్నికల్లో విజయాన్ని చేకూర్చాలని బిషప్‌తో ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్ దాసయ్య ప్రత్యేక ప్రార్థనలు



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల అవకాశాలను దోచుకుంటున్న 'కడియం'

- ఎమ్మెస్పీ నాయకులు మంద కుమార్, సూరన్న

నవతెలంగాణ-కాశిబుగ్గ

మాదిగల రాజకీయ అవకాశాలను కడియం శ్రీహరి దోచుకుంటున్నారని మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు మంద కుమార్, వేల్పుల సూరన్నలు అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం జన్ను దినేష్ ఆధ్వర్యంలో కాశీబుగ్గలో బిజెపి వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోరుతూ రూపొందించిన కరపత్రాన్ని మంద కుమార్ వేల్పుల సూరన్న ఆవిష్కరించారు. ఎస్సీల వర్గీకరణకు కట్టుబడి ఉన్న బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి, మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలన్నారు. మాదిగ ప్రజా ప్రతినిధులను ఎదగకుండా అణచివేస్తున్న కడియం కావ్యను చిత్తుగా ఓడించి శ్రీహరికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్, నాయకులు కోటరాజు, గంగారపు మల్లన్న, మహేందర్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ మాదిగవాడలో వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్‌కు ఓటు వేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి గాజుల బిక్షపతి, నియోజక వర్గ ఇన్చార్జి అంతడుపు సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, యువజన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి, యువజన జిల్లా నాయకులు చంటి, ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి పట్టణ నాయకులు శ్రీకాంత్ మాదిగ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను చిత్తుగా ఓడించాలని అన్నారు. పూటకో పార్టీ మారుతున్న కడియం శ్రీహరికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.



కేసీఆర్ పాలనలో యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందారు

తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవనబోయిన కుమార్‌యాదవ్

నవతెలంగాణ- హన్మకొండ

తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాల్లో అత్యధిక జనాభా కలిగిన యాదవులు కెసిఆర్ పాలనలో అభివద్ధి చెందారనితెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవనబోయిన కుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ యాదవ మహాసభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కుమార్‌యాదవ్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో యాదవులకు గుర్తింపు గౌరవం లేదన్నారు. అత్యధిక జనాభా కలిగిన యాదవులకు ఒక్క మంత్రి పదవిని కూడా కేటాయించక అవమానించారని అవేదన వ్యక్తం చేశారు. 3శాతం లేని రెడ్లమంత్రి వర్గంలోనూ, నామినేటెడ్ పదవులలోనూ, కార్పొరేషన్ పదవులలోను మొదటి ప్రాధాన్యం ఇచ్చారని,ఇది అన్యాయం అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో యాదవులు కాంగ్రెస్ పార్టీని ఓడించి తమకు జరిగిన అన్యాయానికి తగిన గుణ పాఠం చెప్పాలని గొల్ల కురుమలను కోరారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి గొల్ల కురుమలకు కాంగ్రెస్‌ను ఓడించాలని చెప్పాలని సంఘ నాయకులను కోరారు.

పేకాట స్థావరంపై దాడి

ఐదుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-చిట్యాల

పేకాట స్థావరంపై దాడి చేసి,ఐదుగురు పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి. శ్రవణ్ కుమార్ ఆదివారం తెలిపారు.ఎస్ఐ తెలిపిన ప్రకారం వివరాలు మండలంలోని తిరుమలాపూర్ గ్రామ శివారు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం అందిందన్నారు. ఈ మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో రూ.6000 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని ఎస్ఐ హెచ్చరించారు.



ఐరన్ లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం ఎస్సీ కాలనీ సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం ఇనుప రాడ్లు తీసుకు వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ట్రాక్టర్‌లో నూతన ఇంటి నిర్మాణం కోసం ఇనుప ఊసలను అధిక లోడుతో తీసుకు వెళుతుండగా మైలారం గ్రామంలో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం | ఏప్రిల్ 29, 2024 | www.navatelangana.com

ఎంపీటీసీ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే శ్రీహరి

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన ఎంపీటీసీ తీగల సిద్దులు వివాహ కార్యక్రమం ఆదివారం మండలంలోని నెల్లుట్ల గ్రామ సమీపంలో ఆర్టీసీ కాలనీ భ్రమరాంభిక పంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంపీటీసీ నూతన దంపతులను ఆశీర్వదించారు. వీరితో పాటు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఎంపీటీసీ రాజిరెడ్డి బిక్షపతి మాధవి కుమార్, మండల నాయకులు గణపతి, నాగేందర్, రాజు, ఉపేందర్, ఆంజనేయులు, బాలరాజు, గంగాధర్, మహేందర్ తదితరులు ఉన్నారు.నూతన దంపతులను ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని కుందారం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త డైరెక్టర్ పాలమాకుల నరసయ్య కుమారుని వివాహం ఆదివారం మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నూతన దంపతులను ఆశీర్వదించారు. వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు శ్రీహరి, నాయకులు బొల్లం యాదగిరి, ఎంపీటీసీ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి గ్రామానికి చెందిన సుమారు 50మంది బీఆర్ఎస్ నాయకులు, యువకులు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ లోక్‌సభ ఎంపి అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమ పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన వారిలో వనపర్తి మాజీ సర్పంచ్ ఉంగురాల శ్రీధర్, జీడికల్ గ్రామ మాజీ సర్పంచ్ పరకాల రాజు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కామిడి రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ చంద్రయ్య, వార్డు మెంబర్లు యాకుబ్, ధరవత్ మోతిలాల్,రెడ్డి సంఘం అధ్యక్షుడు చల్లా నర్సిరెడ్డి, కురుమ సంఘం మండల ఉపాధ్యక్షుడు బుచ్చయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ పప్పు సంతోష్ రెడ్డి, సందీప్, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, ఉప్పలయ్య, బాల రామయ్య, అబ్బాసాయిలు, మల్లేష్, భిక్షు, మహేందర్, వేణు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొల్లంపల్లి నాగేందర్, పిఏసీఎస్ చైర్మన్ ఉపేందర్, దుసరి గణపతి, ఆంజనేయులు, గంగాధర్, కొండబోయిన రాజు, శ్రీనివాస్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జేఈఈ మెయిన్స్ ర్యాంకర్‌కు సన్మానం

నవతెలంగాణ-జనగామ

జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకు సాధించిన లంబాడి ముద్దుబిడ్డ బానోతు సంగీతను ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన తల్లిదండ్రులు ఇడ్లీలు అమ్ముతూ కుటుంబ పోషణతో విద్యార్థిని చదివించగా జై మెయిన్స్‌లో మంచి ర్యాంకు సాధించడం పట్ల లంబాడి హక్కుల పోరాట సమితి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం, తెలంగాణ గిరిజన సంఘం నాయకులు అభినందించారు. ఆదివారం జనగామ పట్టణంలో లంబాడి సంఘం నాయకులు విద్యార్థిని సంగీతతో పాటు తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు మూడ్ లక్ష్మణ్ నాయక్, అజ్మీర స్వామి నాయక్, రెండవ వార్డు కౌన్సిలర్ వాంకుడోతు అనిత, భూక్యా వాసు నాయక్, బానోత్ హరిలాల్, భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం లంబాడి గిరిజనుల ముద్దుబిడ్డ బానోతు సంగీత జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 2253 ర్యాంకు సాధించడం అదృష్టమని భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించి లంబాడి జాతి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. బానోతు సంగీత తల్లిదండ్రుల కష్టాన్ని చూసి కసితో చదివి మంచి ర్యాంకు సాధించిందని అన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షల్లో రాసినప్పటికీ జనగామ పట్టణంలో ఏటీవీ జూనియర్ కళాశాలలో చదువుతూ మంచి ర్యాంక్ సాధించడం శుభ పరిణామం అన్నారు. భవిష్యత్తులో తల్లిదండ్రుల పేరును జాతి పేరు ప్రతిష్ట తేవాలని, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు లకవాత్ లాల్మ నాయక్, మరిగడి మాజీ సర్పంచ్ రామవత్ మీట్యా నాయక్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మీరా మంగమ్మ ఎర్రగొల్లపహాడ్ ఎంపీటీసీ వెంకటేష్, లయన్ బానోత్ రవి నాయక్, వెంకన్న నాయక్, అజ్మీరా దయాకర్, అజ్మీరా సురేష్ నాయక్, భూక్యా జ్యోతి, భూక్యా రజనీ బాయి, కేతవత్ మహేష్ నాయక్, అజ్మీరా నరేష్ ఠాకూర్, శ్రీరామ్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని సీఎం తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భూక్య సోమన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమన్న కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ నాయక్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో... ఒకరు మృతి - ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-లింగాలగణపురం

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం మండలంలోని నెల్లుట్ల లింగాలగణపురం ప్రధాన రహదారి శ్రీనరసింహ స్వామి రైస్ మిల్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గంగదారి వీర రాఘవేంద్ర అలియాస్ రఘు (28) హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. ఆదివారం కావడంతో తమ స్నేహితుడు ధ్రువతో కలిసి సొంత ఊరికి బయలుదేరారు. ప్రమాదవశాత్తు రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో రఘుకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. నెల్లుట్లకు చెందిన పరుశురాములు, ధ్రువకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు సోదరీలు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్లుతున్న క్రమంలో నెల్లుట్ల-లింగాలఘనపురం వెళ్లే ప్రధాన రోడ్డుపై బైక్ ఆక్సిడెంట్ అయిపడివున్న క్షతగాత్రులకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ప్రథమ చికిత్స అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అంబులెన్స్ రప్పించి వారిని ఏరియా ఆసుపత్రికి పంపించిన అనంతరం సంబంధిత ఏరియా ఆసుపత్రి వైద్యులతో స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని కోరారు.





అక్రమ రోడ్డు కటింగ్‌లకు బాధ్యులు ఎవరు..?

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



మండలంలోని పలు గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ కొరకు, ఇతరత్రా అవసరాలకు గాను తీసిన అక్రమ రోడ్డు కటింగ్‌లు దాదాపు అన్ని గ్రామాలలో పదుల సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. ఏడు, ఎనిమిది సంవత్సరాల క్రితం తవ్వితీసిన రోడ్డు కటింగ్‌లు నేటికీ పలుగ్రామాల్లో అట్లే యథాస్థితిగా ఉన్నాయి. మిషన్ భగీరథ పైప్‌లైన్ తీసిన కాంట్రాక్టర్ పట్టించుకోకపోగా గ్రామపంచాయతీలు కూడా శ్రద్ధ వహించి వాటిని సరి చేయడంలో శ్రద్ధ చూపక వదిలి పెట్టిన పరిస్థితి నెలకొంది. గత సంవత్సరం ఈజీఎస్ నిధుల నుండి గ్రామాల్లో సీసీ రోడ్లు వేసిన చోట్ల తప్ప మిగతా ప్రాంతాలు అట్లే మిగిలిపోయినవి. ఇటువంటి ప్రాంతాల్లో కొత్తవారు వాహనాలతో గ్రామాలకు వచ్చినప్పుడు ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు నెలకొంటున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. అదే విధంగా డబుల్ రోడ్డు ఫార్మేషన్ లేని పంచాయతీ రాజ్ రోడ్లపై కూడా అనేక చోట్ల రైతులు, ఇతరులు వారి అవసరాలకు రోడ్ తవ్వి తీసిన అక్రమ కందకాలతో కూడ వాహనాల రాక పోకల ద్వారా ప్రమాదాలు జరిగినను అధికారులు పట్టించుకోలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా పాలకుర్తి నుండి ఈరవెన్ను వరకు గల పంచాయతీరాజ్ రోడ్డు విస్తరణ కొరకు పనులు ప్రారంభించి సంవత్సరం దాటిన వాటిని పట్టించుకోవడం లేదు. రోడ్డు విస్తరణ విషయం దేవుడెరుగు ప్రస్తుతం రోడ్డుపై గల అనేక రోడ్డు కటింగ్‌లను కూడా కనీసం సరి చేయకపోవడం విచారకరమని వాహనదారులు,ప్రయాణికులు అసంతృప్తిని వెలుబుచ్చుతున్నారు. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ వహించి కనీసం రోడ్డుపై గల అనేక రోడ్డు కటింగ్‌లను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ రాజ్ డీఈ రామలింగయ్య చారిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. మండలంలోని తాటికొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారంనిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సావిత్రి ధర్మచార్యులు, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జీవన్‌రెడ్డిలను వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్ దంపతులు చల్లా ఉమా సుధీర్ రెడ్డి ప్రత్యేకంగా శాలువ, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. 60మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈమధుర జ్ఞాపకాలను తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, పూర్వవిద్యార్థులు చల్లా ఉమాదేవి, శోభ, సోమక్క, వనజ, శైలజ, రజిత, గోవిందు ఆనందం, లక్ష్మణా చారి, సిద్దుల సుదర్శన్, చల్లా అమరేందర్ రెడ్డి, రాజు, సత్యం, లింగారెడ్డి, కుమార్, సత్యనారాయణ, తలగంపల బిక్షపతి, రాజేందర్, ప్రతాపగిరి కుమారస్వామి, బేతి శ్రీనివాస్ రెడ్డి, కుంబోజు మల్లేశం, పోకల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్ షోకు తరలిన పార్టీ శ్రేణులు





నవతెలంగాణ-జఫర్‌గడ్

మాజీ సీఎం, బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్ రోడ్ షోకు ఆదివారం మండల కేంద్రం నుండి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశానుసారం మాజీ మార్కెట్ డైరెక్టర్ తాటికాయల వరుణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు హనుమకొండలో జరిగే రోడ్ షోకు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులను తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఉద్యమ నాయకుడు గెలవబోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుడ్డేటి స్వామి, ఇల్లందుల రాజు మాజీ వార్డ్ మెంబర్ మాత్రాస్ రమేష్ బాబు, బల్లెపు రవి, తాటికాయల యాకయ్య, మూడుకే యాకరాజు, బొడ్డు నరేందర్, శేఖర్, బోట్ల శివ, నాగరాజు, నల్లబోయిన రమేష్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : వరంగల్‌లో కేసీఆర్ తలపెట్టిన రోడ్డు షోకు ఉమ్మడి స్టేషన్‌ఘనపూర్ మండలం నుండి భారీగా ఆ పార్టీ శ్రేణులు ఆదివారం విద్యార్థి ఉద్యమ నాయకులు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, క్లస్టర్ ఇంచార్జీ మాలోత్ రమేష్ నాయక్, స్టేషన్‌ఘనపూర్ నుంచి బంగ్లా శ్రీను,పట్టణ అధ్యక్షుడు మునిగల రాజు, యూత్ అధ్యక్షులు మారేపల్లి ప్రసాద్ బాబు, ఆకారపు అశోక్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

కాంగ్రెస్ గెలుపు తథ్యం.. మెజార్టీయే లక్ష్యం...

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని, భారీ మెజార్టీ లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.మండలం నుండి కాంగ్రెస్‌కు పదివేల మెజార్టీ తీసుకురావాలన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, నెహ్రూ నాయక్, ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, వేణు, యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సమ్మయ్య, వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు, మండల పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా బైక్ రైడ్‌లు...

- నిబంధనలు పాటించని యువత
- శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తొర్రూరు



పట్టణంలో వాహనదారులతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందలాది వాహనాలతో ప్రజలతో రద్దీగా ఉండే రహదారిపై యువకులు విచ్చలవిడిగా బైకులపై తిరుగుతూ ప్రజలను అవస్థలకు గురిచేస్తున్నారు. పలుమార్లు ప్రమాదాలు కొన్ని తెచ్చుకుంటున్నారు. యువత నిబంధనలు పాటించకుండా, లైసెన్సులు లేకుండా, బైక్‌పై ముగ్గురు, నలుగురు, మైనర్లు బైకులు నడుపుతూ అతివేగంగా వెళుతున్నారు. రద్దీగా ఉండే ప్రదేశంలో బైకులతో అతివేగంగా తిరుగుతూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. దీనివలన తరచూ పట్టణంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారి, బస్టాండ్ సెంటర్, అన్నారం రోడ్డు సెంటర్, గాంధీ సెంటర్, కూరగాయల మార్కెట్ రోడ్డులో రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోడ్లు ఇరుకుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. దుకాణదారులకు సరుకులను తీసుకువచ్చే భారీ లారీలు రోడ్లపై నిలుపుతూ అన్లోడ్ చేయడంతో ఇతర వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. పుట్‌పాత్ ఆక్రమణలతో ఆటోలు, బస్సులు, లారీలు, బైకులు, రిక్షాలు, చివరకు కాలినడకన వెళ్లే వారు కూడా ప్రధాన రహదారిపైనే వెళ్లడంతో ట్రాఫిక్ సమస్యలతో పాటు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతూ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రతి మంగళవారం స్థానికంగా సంత ఏర్పాటు చేస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుండి రైతులు కూరగాయలు, పండ్ల వ్యాపారులు రోడ్డు పక్కనే వాహనాలు నిలుపుతూ వ్యాపారాలు చేసుకుంటారు. ఆ రోజు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో కూడా కొంతమంది యువకులు తమ బైకులతో రాష్ డ్రైవింగ్ చేస్తున్నారు. అధికారులు పట్టించుకుని ట్రాఫిక్, బైక్ రైడింగ్ చేస్తున్న యువకులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం : కూచిపూడి జగదీష్, ఎస్ఐ, తొర్రూరు



పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉంది. వాహనాలను అదుపు చేస్తున్నాం. కొన్ని ప్రదేశాల్లో ట్రాఫిక్ కానిస్టేబుల్‌లను నియమించాం. యువత విచ్చలవిడిగా వాహనాలను నడిపినా, లైసెన్సులు లేకున్నా, రాష్ డ్రైవింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం.గత నాలుగు నెలల కాలంలో త్రిబుల్ రైడ్, రాష్ డ్రైవింగ్ చేసిన 2,500 మందికి జరిమానాలు విధించాం. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన 240 మంది పై కేసులు నమోదు చేసి, వంద మందికి జరిమానా విధించాం. ఏలాంటి పత్రాలు లేని పది వాహనాలను ఆర్టీవో అధికారులకు అప్పగించాం. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

వరంగల్ డీఈవో పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-గార్ల



తన సెల్ ఫోను లిఫ్ట్ చేయ లేదనే కారణంతో కింది స్థాయి ఉద్యోగి డ్రైవర్‌ను ఆకారణంగా బూతులు తిడుతూ, కులం పేరుతో దూషించిన హనుమకొండ జిల్లా విద్యాధికారిని వెంటనే సస్పెండ్ చేసి, అట్రాసిటి కేసు నమోదు చేయాలని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కింది స్థాయి ఉద్యోగులపై ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గం నుండి వచ్చి విధులు నిర్వహిస్తున్న వారిపై అగ్రవర్ణాలకు చెందిన ఉన్నతాధికారులు దాడులు చేయడం, వేధింపులకు గురి చేయడం జరుగుతుందని ఆవేదన వెలిబుచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సీఎం, రాష్ట్ర విద్యాశాఖ ఉన్నత అధికారులు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనపై తక్షణమే స్పందించి బాధిత గిరిజన డ్రైవర్ రామ్ సింకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-బయ్యారం

గత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థులంతా తాము చదువుకున్న బయ్యారం హైస్కూల్లో 1996 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠాలు బోధించిన గురువులను ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులు మందలించిన తీరే తమ భవిష్యత్తును ఇలా తీర్చిదిద్దందని గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, ప్రసాదరావు, శ్రీధర్, రఘు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మృతి చెందిన గ్రామపంచాయతీ కార్మికులకు 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

- జీపీఎంఈఎఫ్ వ్యవస్థాపక కోఆర్డినేటర్ నెమలి నరసయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

విధి నిర్వహణలో అనారోగ్యంతో మృతిచెందిన పంచాయతీ కార్మికుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని పారిశుధ్య కార్మికుల ఉద్యోగ సమాఖ్య వ్యవస్థాపక కోఆర్డినేటర్ నెమలి నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాలుగా పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న అలెగ్జాండర్ కుమారుడు క్షయ వ్యాధితో అకస్మాత్తుగా కొన్ని రోజుల క్రితం మృతి చెందగా మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు జీవిత బీమా ప్రభుత్వమే చెల్లిస్తూ చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మృతుల కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన పారిశుధ్య కార్మికుల, ఉద్యోగుల సమాఖ్య (జీపీఎంఈఎఫ్) మండల ఇన్చార్జి దుస్సా సతీష్ మహాజన్, జిల్లా కార్యదర్శి దొంగరి ఉప్పలయ్య, మహిళా విభాగం జిల్లా ఇన్చార్జి నౌదూరు విజయక్క, బ్లాక్ ఇనచార్జ్ యాస సంజీవరెడ్డి, కారోబార్ వేమునూరి శివకుమార్, ఎర్ర శ్రీకాంత్, కొగిల ఈశ్వరి, బోడా సుమన్, లక్ష్మీ, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

గడపగడపకు ప్రచారం నిర్వహించాలి

- బలరాం నాయక్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

కార్యకర్తలు గడప గడపకు ప్రచారం చేసి ప్రభుత్వ పథకాలు వివరించి చేతి గుర్తుకు ఓటు వేసే విధంగా గ్రామ స్థాయి నుంచి పని చేసి బలరాం నాయక్‌ను గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలం పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన కార్యకర్తల బూత్ లెవల్ స్థాయి విస్తత స్థాయి సమావేశం నిర్వహించారు.సోమయ్య,వెంకన్న, ఆయూబ్‌లు హాజరై మాట్లాడారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ భారీ మెజారిటీతో గెలిపించాలని, కార్యకర్తలు గడప గడపకు కాంగ్రెస్ పథకాలు ఇంటింటికి ప్రచారం చేపట్టాలన్నారు. ఆగస్టు 15కు రైతు రుణమాఫీ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుడ్ల దేవేందర్, ఖలీల్ ఖాన్, నాయకులు వావిలాల ఎల్లయ్య,గంపల శివ,ముక్కెర లాలయ్య,వావిలాల నర్సింగరావు, దేవులపల్లి విజయకుమార్, కట్కూరిరాధిక, సులేమాన్, డొంగిరి మధు, సరికొప్పుల శ్రీనివాస్, గౌస్, అక్షిత్, గద్దల నవీన్, ఎండీ సిరాజ్, ఎండీ అక్బర్, బండారి లక్కీ, గీకురు భాగ్య, రంజిత్,పోలెబోయిన గోపాల్, ఈసం హరికృష్ణ, గోపాల్, ఎంపెల్లి రమ, బంటు ఉదయ, ఫరూక్, తరుణ్, పాగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి గెలుపుకై ఇంటింటి ప్రచారం

బయ్యారం : మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ ఆదివారం బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీలో మహిళా కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు తగిర నిర్మలా రెడ్డి, ఎంపీటీసీ తమ్మిశెట్టి కుమారి, భూక్యా లక్ష్మి, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, ఉప్పలపాడు మాజీ ఉపసర్పంచ్ మూల ఉషారాణి, మాలోత్ పార్వతి, మండల మహిళ ప్రధాన కార్యదర్శి మండా రేణుక, జయమ్మ, నందిపాటి భవాని, పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కన్నుల పండువగా ఆనేపురం నాగేంద్రస్వామి వార్షికోత్సవం

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని ఆనేపురం నాగేంద్రస్వామి23వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం చైత్ర మాసం బహుళ పంచమి రోజు ఆలయ చైర్మన్ గుగులోతు అమ్మనాయక్, ఆలయ నిర్వాహకులు, భక్త మండలి సభ్యులు ఆలయ వార్షికోత్సవాన్ని అంగరంగా వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ వార్షికోత్సవంలో భాగంగా ముందుగా ఆలయంలో ఆనేపురం గ్రామ పురోహితులు బైరోజు యాకాంబ్రాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ గుగులోతు అమ్మనాయక్, కాంతమ్మ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో బండ్లు - తిరుగుట (ప్రభ బండ్లు) కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. జాతర సందర్భంగా పోటెత్తిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గుగులోతు అమ్మ నాయక్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్త మండలి సభ్యులు, భక్తులు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్‌కు...
మద్దతుగా మే 3న సీపీఐ సభ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కాంక్షిస్తూ మే 3న జరిగే సీపీఐ ఎన్నికల సభను జయప్రదం చేయాలని, మేడేను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి పిలుపు నిచ్చారు. ఆదివారం మహబూబాద్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కౌన్సిల్ సమావేశం నల్లు సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ సీపీఐ బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించడానికి సీపీఐ ఆధ్వర్యంలో మే 3న నిర్వహించ తలపెట్టిన ఎన్నికల సభకు మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని 5000 మంది సీపీఐ శ్రేణులతో ఎన్నికల సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పిన కేసీఆర్, కేటీఆర్‌లకు బుద్ధి రాలేదన్నారు. ఇంకా అహంకార మాటలు మాట్లాడుతున్నారన్నారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించామని పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ శ్రేణులు ఇండియా కూటమిని గెలిపించబోతున్నట్లు విజయ సారధి తెలిపారు. మే 3న జరుగుతున్న సీపీఐ ఎన్నికల సభకు రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మహబూబాబాద్ సీపీఐ ఎన్నికల ఇన్చార్జి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, లోక్‌సభ అభ్యర్థి బలరాం నాయక్ పాల్గొంటారని, సభను జయప్రదం చేయాలని విజయ సారధి పిలుపు నిచ్చారు. మేడేను జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.అజయ్ సారధి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, నాయకులు పెరుగు కుమార్, కట్లోజు పాండురంగ చారి, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వరిపెల్లి వెంకన్న, నెల్లూరి నాగేశ్వరరావు, చొప్పరి శేఖర్, కర్ణం రాజన్న, జంపాల వెంకన్న, సారిక శ్రీనివాస్, వెలుగు శ్రావణ్, మాలోతు రవీందర్, మేక వీరన్న, బానోతు లింగ్యా నాయక్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, నాదెండ్ల పద్మ, చిర్ర సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలకు గ్రీన్ సిగ్నల్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



మేడే ఉత్సవాలకు ఎన్నికల కోడ్ అడ్డంకిగా లేదని ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండి. దావూద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్ని రోజులుగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మేడే ఉత్సవాలు జరుపుకోవాలా..? వద్దా..? అని పార్టీ సందిగ్ధంలో ఉందన్నారు. అయితే సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఎన్నికల కమిషన్‌కు లేఖను రాయగా మేడే ఉత్సవాలు జరుపుకోవచ్చని సర్క్యులర్ జారీ చేసిందని దావూద్ తెలిపారు. ఈ మేరకు పార్టీ కార్యకర్తలు, అన్ని వర్గాల కార్మికులు మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మతోన్మాద బీజేపీ ఓటమే లక్ష్యం

- మానుకోటలో కాంగ్రెస్ గెలుపుకు ప్రచారం
- మే 5న మానుకోటలో సభ, హాజరుకానున్న సీపీఎం శ్రేణులు
- సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



దేశంలో మతోన్మాద బీజేపీని కార్పొరేట్ శక్తులను ఓడించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను సాధించడం కోసం కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేయనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మహబూబాబాద్ సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాదుల శ్రీనివాస్ మాట్లాడారు.తెలంగాణలో భువనగిరి మినహా మిగిలిన అన్ని పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు, అందులో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. పదేళ్ల దేశాన్ని పరిపాలించిన బీజేపీ, రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ ప్రజల ఆశలు ఆకాంక్షను నెరవేర్చలేకపోయిందని, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేశారని విమర్శించారు.సీపీఎం పార్టీ అఖిల భారత స్థాయిలో దేశ సార్వభౌమత్వాన్ని రక్షించే దిశగా ఇండియా కూటమిగా ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సాధించడంలో బీజేపీ, బీఆర్ఎస్‌లు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నిర్లక్ష్యంగా వదిలేశారని,గిరిజన యూనివర్సిటీని ఏర్పాట్లు తుంగలో తొక్కారని, మానుకోట కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటులో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్‌ను గెలిపించడం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి విభజన హామీలు అమలు చేసుకోవడం పాటు విద్యా, సాగు, తాగు నీరు, పోడు భూములు సాధించుకోవాలని లక్ష్యంతో మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సాగునీటి వనరులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు.

బయ్యారం చెరువుతో పాటు పెద్ద చెరువులను రిజర్వాయర్లుగా మలచడంలో వైఫల్యం చెందారని, ఎస్సారెస్పీ జలాలను సకాలంలో రైతులకు అందజేయడంలో బీఆర్ఎస్ పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. మతోన్మాదాన్ని ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టి ప్రజలను విభజించి పాలించాలని రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి ఓటమి లక్ష్యంగా సీపీఎం ప్రచారం చేస్తుందని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం మే 5న బాలాజీ గార్డెన్‌లో భారీ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు జిల్లా వ్యాప్తంగా సీపీఎం శ్రేణులు నాయకులు, బలరాం నాయక్ హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయకుని గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, గునిగంటి రాజన్న, అల్వాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు రాక.. మేత లేక...
నిధుల లేమితో నిలిచిన గడ్డి విత్తనాల సరఫరా - ఆందోళనలో అన్నదాతలు

పశుగ్రాసానికి తీవ్ర ఇక్కట్లు..!

నవతెలంగాణ-తొర్రూరు



గడ్డి విత్తనాల పంపిణీలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుంది. సరైన మోతాదులో మేత లభించక పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో పశుపోషణ భారంగా మారిందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే గడ్డి విత్తనాలను సకాలంలో సరఫరా చేసుంటే ఈ దుస్థితి ఉండేది కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొర్రూరు మండలంలో 80 శాతం మంది వ్యవసాయ ఆధారిత ప్రజలు కావడంతో పశువులసంఖ్య బాగానే ఉంది. మండలంలోని 29 గ్రామ పంచాయతీలు, ఒక మున్సిపాలిటీ పరిధిలో ఎద్దులు, ఆవులు 1,81,554 ఉండగా, దున్నపోతులు 1,29,628, గొర్రెలు 6,77,881, మేకలు 1,78,035 ఉన్నాయి. కానీ ఈసారి గడ్డి విత్తనాల పంపిణీ నిధుల లేమితో ప్రభుత్వం గాలికి వదిలేసింది. అసలే విపరీతమైన ఎండలు. దీనికి తోడు నీటి వనరులు సైతం అడుగంటిన పరిస్థితుల్లో పశుగ్రా సానికి గడ్డుకాలం దాపురించిందని పశు పోషకులు ఆందోళన చెందుతున్నారు.

75 శాతం రాయితీపై గడ్డి విత్తనాలు సరఫరా..

మండలంలో ఉన్న రైతులకు ఏటాపశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 75శాతం రాయితీపై గడ్డి విత్తనాలు సరఫరా చేస్తారు. ఇందుకోసం బడ్జెట్ కేటాయించి కొనుగోలు చేసి రైతులకు ఇస్తారు. ఈ విత్తనాలు జనవరి, ఫిబ్రవరి నెలలో పశువైద్యశాలకు చేర్చి అక్కడి నుంచి అన్నదాతలకు రాయితీపై అందిస్తారు. అయితే ఈ ఏడాది రాయితీ విత్తనాలకు బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంతో పంపిణీ నిలిచిపోయినట్లు సమాచారం. యాసంగి ఆరంభంలో పంపిణీ చేసే గడ్డి విత్తనాలను వేసవిని దృష్టిలో ఉంచుకొని రైతులు సాగు చేస్తారు. త ద్వారా పశుగ్రాసానికి కొరత రాకుండా ఉంటుంది. కానీ ఇప్పటివరకు గడ్డి విత్తనాలు పశువైద్యశాలకు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ప్రత్యామ్నాయ చర్యలు..

గడ్డి విత్తనాలు ఇప్పటివరకు అందకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ చర్యలు అన్వేషిస్తున్నారు. జొన్న, మొక్కజొన్న పంటల వైపు దృష్టి సారించారు. పొలంలో సొంత బోర్లు ఉన్నవారు బిందు సేద్యం ద్వారా మొక్క జొన్న, జొన్న పంటలను పండిస్తూ తమ పశువులను కాపాడుకుంటున్నారు. మరోవైపు వర్షాధార పంటల రైతులు మాత్రం బయటి నుంచి గడ్డిని కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి గడ్డి విత్తనాలు పంపిణీ చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

15 క్వింటాలకు ఇండెంట్ పెట్టాం :
బి.వెంకట్, మండల పశువైద్యాధికారి, తొర్రూరు, మహబూబాబాద్

ఈ సంవత్సరం బడ్జెట్లో విత్తనాలు రాలేదు. రైతులు కూడా ప్రతిరోజు వచ్చి అడుగుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు తెలియజేశాం. ఈ సీజన్‌లో 15 క్వింటాళ్ల గడ్డి విత్తనాలు ఇండెంట్ పెట్టాం. అవి రావాల్సి ఉంది.



బేషజాలు లేకుండా కలిసి పని చేయాలి

- ఎమ్మెల్యే కడియం, ఇన్‌చార్జీ ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



పాత, కొత్త అని గాక, బేషజాలు లేకుండా పార్టీ శ్రేణులు కలిసి పని చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో పార్టీ సమన్వయ కమిటీ ముఖ్య నాయకులతో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజకవర్గ ఇన్‌చార్జీ సింగపురం ఇందిరతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 24న జరిగిన ఓరుగల్లు జనజాతర భారీ భహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

బూత్ స్థాయిలో పార్టీకి ఓట్లు సాధించిన వారే భవిష్యత్ నాయకులని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికీ తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. మే 1,2,3లలో బూత్ కమిటీల ఆధ్వర్యంలో ప్రతీ గ్రామంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు 5గ్యారంటీలను వివరించాలని, అలాగే 4,5,6 తేదీలలో ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి కార్యక్రమాన్ని మహిళలతో నిర్వహించాలని తెలిపారు. మండల అధ్యక్షులు, మండల సమన్వయ కమిటీల ఆధ్వర్యంలో మండల సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసుకొని, 30నాటికి గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రిసెప్షన్ వేడుకల్లో ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని అమీనాబాద్, అక్కల్ చెడ గ్రామాలలో జరుగుతున్న రిసెప్షన్ వేడుకలకు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఆదివారం పాల్గొన్నారు. గ్రామానికి చెందిన జాటోత్ వెంకన్న, పల్లవి, బానోతు వీరన్న, దివ్యల రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రవు, పులి అనిల్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్లపల్లి రవీందర్రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు భూక్యగోపాల్ నాయక్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్,మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, గ్రామాధ్యక్షుడు పులిచెరు రాజేందర్ పాల్గొన్నారు.

పర్వతగిరి: మండలంలోని గోరుగుట్ట తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోతు రవి నాయక్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్,టి. సోమారం మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, కరిమిల్ల దుర్గారావు పాల్గొన్నారు.



కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిండ్రు..

- హంగ్ వస్తే మనమే కీలకం - బీఆర్ఎస్‌ను గెలిపించాలి : మాజీ సీఎం కేసీఆర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామిలను నమ్మి మోసపోయిండ్రు.. అని ప్రజలనుద్దేశించి కేసీఆర్ అన్నారు. రైతు బంద్ డబ్బులు రాలే, కరెంటు కోతలు,పంటలు ఎండిపోతున్నయ్.. సా గు నీరు లేదు.. మంచినీళ్లు వస్తలేవు.. ఇన్ని ఇబ్బందులా..? ఈ ప్రభుత్వం ఏం చేయలేకపోతుందన్నారు. ఈ చేతకాని సీఎం రేవంత్ క్రిష్ణ నదిని కూడా నేనే కట్టించినంటున్నడు.. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతుందన్నారు. ఈ సీఎం చిత్ర విచిత్రంగా మాట్లాడుతున్నడన్నారు. వరంగల్‌కు కాళేశ్వరం నీళ్ల రాలేదంటున్నడు.. రామప్ప, పాకాలకు నీళ్ల ఎక్కడి నుండి వచ్చినయని ప్రశ్నించారు. ఈ సీఎం తెలంగాణ చరిత్ర, భూగోళం తెల్వదన్నారు. మన పాలనలో ఇలాంటి పరిస్థితి వుండెనా..? ఇవన్నీ పోవాలంటే ఎవరు పోరాటం చేయాలే.. నేనేనా..? పోయిన ఎన్నికల్లో నన్ను కిందపడేసి మళ్లీ నేనే కొట్లాడాలని చెబుతున్నరా ? అని కేసీఆర్ ప్రజలనుద్దేశించి అన్నారు. ఇవ్వాళ రాష్ట్రంలో ఏం జరుగుతుందో ఆలోచించాలన్నారు. హైద్రాబాద్‌లో బిల్డర్లకు పర్మిషన్లు ఇవ్వడం లేదని, పర్మిషన్ ఇవ్వాలంటే కాంగ్రెస్ పార్టీకి లంచం ఇవ్వాలంట అని ఆరోపించారు. వీళ్ల బండారం బయటపెడతామన్నారు. మన పాలనలో భూముల ధరలు పెరిగినాయని, కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు తగ్గాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. మహిళలకు రూ. 2,500 ఇస్తమన్నడు.. ఇచ్చిండా ? అని ప్రశ్నించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పి చేయలేదన్నారు. ఓరుగల్లు పోరుగల్లు అయితేనే తెలంగాణ వచ్చిందన్నారు. కాళోజీ, జయశంకర్‌లను తలుచుకుంటేనే ఉద్రేకమొస్తదన్నారు. బిఆర్ఎస్ పాలనలో వరంగల్‌లో 24 అంతస్తుల మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో కాకతీయ మెగాటెక్స్‌టైల్స్ పార్క్‌ను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఉమ్మడి వరంగల్‌లో 5 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామన్నారు.

'కడియం' శాశ్వత రాజకీయ సమాధి

కడియం శ్రీహరి చేసిన మోసానికి శాశ్వతంగా రాజకీయ సమాధి అవుతాడని కేసీఆర్ చెప్పారు. ఇక్కడ ఆయనకు పార్టీ టికెట్ ఇవ్వడమే కాకుండా ఉపముఖ్యమంత్రిని చేశాం.. అయినా ద్రోహం చేశారు.. సుప్రీం కోర్టుకు పోయేయైన ఆయన శాసనసభ్యత్వాన్ని రద్దు చేయిస్తామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో 3నెలల్లో ఉప ఎన్నిక రాబోతుంది.. ఈ ఉప ఎన్నికలో డాక్టర్ టి. రాజయ్య ఎమ్మెల్యే కాబోతున్నారన్నారు. ద్రోహులకు ఇదే గుణపాఠమన్నారు.

బీజేపీని వ్యతిరేకించినందుకు నా బిడ్డను జైల్లో పెట్టారు..

బీజేపీని వ్యతిరేకించినందుకు నా బిడ్డను జైల్లో పెట్టారన్నారు. జైళ్లకు భయపడనన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నన్నుద్దేశించి నా కండ్లు పీకి గోలీలాడుకుంటా.. నీ పేగులు మెడలేసుకుంటా.. ముడ్డి మీద చెడ్డి లాక్కుంటా..చర్లపల్లి జైలుకు పంపుతా అంటూ మాట్లాడుతున్నాడని, నేనెప్పుడన్నా అట్ల మాట్లాడిన్నా ? అని ప్రశ్నించారు. గీ జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా ? అన్నారు. కేసీఆర్ జైళ్లకు భయపడడన్నారు. తెలంగాణ ఉద్యమం ఇంకా ముగియలేదని, తెలంగాణ పునరుజ్జీవం పూర్తి చేయాల్సి వుందన్నారు. మైనార్టీ సంక్షేమానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. మైనార్టీ గురుకులాలు పెట్టి మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యనిందించామన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ రోడ్డు షోలో వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్, శాసనమండలి వైస్ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూధనాచారి, బస్వరాజ్ సారయ్య, మాజీ ఛీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్‌తాటికొండ రాజయ్య, గండ్ర వెంకట రమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే తొలుత ఎఫ్‌పీసీల ద్వారా ధాన్యం కొనుగోలు

- సెర్ఫ్ రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్రంలోనే తొలుత ఎఫ్‌పీసీల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, ఎఫ్‌పిసిల ద్వారా ధాన్యం కొనుగోలు ఫుడ్ ప్రాసెసింగ్‌లో వరంగల్ మహిళల పని తీరు అద్భుతమని, వరంగల్ జిల్లా సిబ్బంది సేవలు అభినందనీయమని సెర్ఫ్ రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా జిల్లాలోని రాయపర్తి, వర్ధన్నపేట మండలాలలో సెర్ఫ్ రాష్ట్ర బృందం పర్యటించారు. వరంగల్ జిల్లా మహిళలు సెర్ఫ్ సిబ్బంది సలహాల సూచనలతో వివిధ రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను అద్భుతంగా నిర్వహిస్తున్నారని సెర్ఫ్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ సిహెచ్. శ్రీనివాస్, కోఆర్డినేటర్ చంద్రశేఖర్‌లు అన్నారు. మండలంలోని ఇల్లంద గ్రామంలో పీఎం ఎఫ్‌ఎంఈ స్కీం ద్వారా 10 లక్షలతో ఏర్పాటుచేసిన (ఫుడ్ ప్రాసెసింగ్) బేకరీ ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా డిఆర్డిఏ కార్యాలయంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి,అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవిలను తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఏపీఎంలు వేణు, కిరణ్, సిసి గోలి కొమరయ్య, వివో ఏ.రమ్య పాల్గొన్నారు.

ఏఆర్ కానిస్టేబుల్ చేతిలో గన్ మిస్ ఫైర్

నవతెలంగాణ-వరంగల్



ఏనుమాముల న్యూ గ్రేయిన్ మార్కెట్ ఎన్నికల స్ట్రాంగ్ రూం 32లో ఆదివారం ఏఆర్ కానిస్టేబుల్ రాజేష్ చేతిలో ఎస్ఎల్ఆర్ గన్ చేతి నుంచి జారిపడి మిస్ ఫైర్ కావడంతో ఆయన ఎడమ కాలులో బులెట్ దిగి గాయం కాగా చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుం రాజేష్ ఆరోగ్యం మెరుగ్గానే ఉందని వైద్యులు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజేష్ గ్రేయిన్ మార్కెట్ ఎన్నికల స్ట్రాంగ్ రూం వద్ద 21 రోజుల నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. వీరి స్వస్థలం వరంగల్ నగరంలోని రంగశాయిపేటకు చెందిన వారుగా ఏనుమాముల ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రంతోపాటు మాణిక్యపురం, వడ్డిచర్ల, నాగారం, సిరిపురం గ్రామంల్లో ఆదివారం బీజేపీ నాయకులు బర్ల కృష్ణ, కే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌ని భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు చౌదర్పల్లి సతీష్, జనగాం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సోమిడి వెంకటరెడ్డి, బీజేపీ మండల కార్యదర్శి కాళ్ళే గణేష్,సీనియర్ నాయకులు నర్సింగ ఉపేందర్, బీజేవైఎం మండల నాయకులు జెట్టా వేణు, నాకిర్త మల్లేష్, నాకీర్తన నరేష్ పాల్గొన్నారు.

కాళేశ్వర ముక్తీశ్వరస్వామిని దర్శించుకున్న కలెక్టర్లు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామిని భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు భవేష్ మిశ్రా, ఇలా త్రిపాఠి దంపతులు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా కలెక్టర్లకు అర్చకులు రాజగోపురం నుంచి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి ఆలయంలో అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం చేయించారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మహదేవపూర్ తహసీల్దార్, ప్రహ్లాద్ రాథోడ్, ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

జన జాతర సభ ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రంలోని ఈ నెల 30న జరిగే భారీ జన జాతర సభకు రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి రానున్న దష్ట్యా మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ పెట్రోల్ బంక్ వెనకాల ఆదివారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కార్యకర్తలతో ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పక్కనే ఉన్న ఎలిప్యాడ్ ఏర్పాట్లను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ బహిరంగ సభకు నియోజకవర్గంలోని పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉన్న దష్యా సభలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్ గౌడ్, నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ విజన్ రావు, నాయకులు బొట్ల తామస్, మేకల బిక్షపతి కొలెపాక సాంబయ్య, పున్నం రవి, పట్టేమ్ శంకర్, మోడెం ఉమేష్ గౌడ్, మైస బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



కూటమి అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని మతతత్వ కార్పొరేటు విధానాలు అవలంబిస్తున్న బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన జిల్లా పార్టీ విస్తత స్థాయి సమావేశానికి జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షత వహించగా సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఈడి, సిబిఐ, ఐటిలను ఉపయోగించి ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి గేర్లలో గుక్కింది తప్ప అదనంగా సాధించింది ఏమీ లేదన్నారు. గవర్నర్ వ్యవస్థ ద్వారా ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలను కూలగొట్టడం, లొంగదీసుకోవడం, బెదిరీయడం, బిల్లులు ఆపేయడం వెనక్కి తిరిగి పంపడం తప్ప అదనంగా చేసిందేమి లేదని తీవ్రంగా విమర్శించారు. 49 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా చేసి పెట్టుబడుదారి వర్గానికి ఊడిగం చేసి కార్మిక వర్గానికి అన్యాయం చేసిందన్నారు. మున్సిపాలిటీ ఏరియాలలో ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందని, ఉపాధి హామీ చట్టానికి సంవత్సరానికి 200 రోజుల పని దినం రోజు కూలి 600 ఇస్తామని మాట తప్పిందన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించలేదని, ఇండ్లు లేని నిరుపేదలందరికీ ప్రధాని అవాచి యోజన పథకం కింద గుంట భూమి పది లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేస్తామనే మాట గాలిలో కలిసిందన్నారు. రైతు మెడలకు ఉరితాలు వేసే మూడు అగ్రి చట్టాలు తెచ్చాడని మండి పడ్డారు. రైతంగం సంవత్సరం పాటు పోరాటం చేసి అట్టి రైతు వ్యతిరేక అగ్రి చట్టాలను రద్దు చేసుకున్నారని, రైతు పండించిన పంటకు మద్దతు ధర కోసం చట్టం చేస్తామని మాట తప్పడని ఆరోపించారు. అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేశాడని, పోడు రైతులకు పట్టాలు ఇవ్వలేదన్నారు. దళితుల మీద గిరిజనుల మీద మహిళల మీద ఆదివాసుల మీద దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు తప్ప అదనంగా ఉడకబెట్టిందేమీ లేదన్నారు. ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతం ఆధారంగానే మోడీ సర్కారు పాలన జాగిచ్చిందు తప్ప అదనంగా చేసిందేమీ లేదని ఆరోపించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మనధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలనే ప్రయత్నం చేస్తుండని విమర్శించారు. ఒకే దేశము ఒకే ఎన్నిక ఒకే పాలన సిస్టం ద్వారా ఎన్నికలు లేకుండా ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసే భారీ కుట్రకు ప్రయత్నం చేస్తుండ న్నారు. అందుకోసమే మోడీ సర్కార్ను ఓడించి ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని డాక్టర్ కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సాయిలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రమేష్,శ్రీధరు, శేఖర్, రాజు, రజిని, రోజా, మల్లేశ్వరి, రవి, లింగయ్య, రేష్మ, మమత పాల్గొన్నారు.



వణ్యప్రాణుల కోసం ఉచ్చులు, విద్యుత్ తీగలు అమర్చొద్దు

కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాళేశ్వరం పోలీసుస్టేషన్ పరిధిలోని చంద్రుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం కాటారం డీఎస్పీ పోలీసు, అటవీశాఖ, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి గ్రామస్తులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో వణ్యప్రాణుల కోసం గ్రామస్తులు విద్యుత్ తీగలు, ఉచ్చులను అమరుస్తున్నారని, వెంటనే ఆ చర్యలను మానుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహదేవపూర్ సీఐ రాజేశ్వరరావు, కాళేశ్వరం ఎస్సై భవానిసేన్ వన్య ప్రాణుల వేట నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన అంశాలపై అధికారులతో చర్చించారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ తీగలు, ఉచ్చులు బిగించరాదని స్థానికులకు పోలీసులు హెచ్చరించారు. వన్యప్రాణులను వేటాడే వారు, మాంసం విక్రయించే వారి వివరాలు తెలియజే యాలన్నారు. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. బైండోవర్ చేశాక వేటకు పాల్పడితే పీడియాక్టులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. విద్యుత్ వైర్లు, ఉచ్చుల వల్ల వన్యప్రాణులు, మూగజీవాలతో పాటు అమాయక ప్రజలు, రైతులు చనిపోయే అవకాశం ఉందని స్థానికులకు వివ రించారు. కార్యక్రమంలో మహదేవపూర్ ఎఫ్ఆర్ఓ కమలాదేవి,బీట్ ఆఫీసర్ శ్రీను, ఎలక్ట్రిసిటి లైన్‌ఇన్స్పెక్టర్ సదానందం, జీపి సెక్రటరీ సురేష్, మాజీ సర్పంచ్ సురేందర్ ఫారెస్ట్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో తిరుమలగిరి గ్రామం నుండి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లోకి చేరగా వారికి గండ్ర సత్యనారాయణరావు పార్టీ కండువాలు కప్పి పార్టులోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు మచ్చిక రాజ్కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సిరంగి సతీష్, బుగులోని జాతరమాజీ చేర్మన్ పొలాబోయిన విజేందర్ మాల సంఘము అధ్యక్షులు మండల తిరుపతియాదవ సంఘం అధ్యక్షులు బక్కతట్ల సతీష్, టీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు గంగాధరి తిరుపతి వైనాలా రమేష్ వైనాలా శ్రీనివాస్ మచ్చిక మహేందర్ పెండ్యాల వెంకటరెడ్డి, నజీరోద్దీన్ ఇండ్ల శ్రీనివాస్ గంగాధరి వెంకటేష్ మచ్చిక ప్రతాప్ తదితరులు చేరారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మండలంలో పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కు భారీ మెజార్టీ ఇచ్చే విధంగా ప్రతి కార్యకర్త కషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్, కార్యకర్తల రొంటాల వెంకటస్వామి, గంగుల రమణారెడ్డి, చల్లగురుగుల సుదర్శన్, కట్ల చిన్ని తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

ఈ నెల 30న రేగొండన జరిగే సిఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి రఫీ, బిసి సెల్ అధ్యక్షుడు కత్తి సంతోష్, దళిత కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓనపాకల ప్రసాద్ లు అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.వచ్చే నెల13న జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేగొండ మండలంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండ రవీందర్, దండ వెంకటేశ్వర రెడ్డి, తక్కలపల్లి రాజు, పున్నం చందర్ రావు,తిరుపతి,బండారి రాజు, రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, కొమురయ్య బిక్షపతి, పరుశు రాములు, గాంధీ, కుమార్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ విజ్ఞానజ్యోతి గురుకుల విద్యాలయంలో 1999-2000 విద్యాసంవత్సరంలో 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం ఏఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ సమాజంలోని ఆత్మీయ విలువలు, తగ్గిపోతున్న విలువల గురించి వివరించారు.సమావేశంలో పూర్వ ఉపాధ్యాయులు సిహెచ్ నర్సింగారావు. దేవేందర్ రావు. మల్లయ్య సురేందర్. సూర్యనారాయణ. సురేష్, విద్యార్థిని విద్యార్థులు రాజు పవన్ మధు నవీన్ రావ్ రవీందర్ విజయ రామ ధనలక్ష్మి మంజుల పాల్గొన్నారు.

పోల్ చిట్టీల పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోల్ చెట్టీలను బిఎల్ఓ ముసుకు చెన్నా రెడ్డి పంపిణీ చేశారు. ఇంటింటికి తిరుగుతూ పోల్ చిట్టీలు అందజేశారు. గ్రామంలోని ఓటర్లందరూ వినియోగించుకోవాలని కోరారు.

నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలి

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ మార్పు అవసరం
రాష్ట్ర ప్రజా సంఘాల జేసీ చైర్మన్
ఆచార్య కూరపాటి వెంకటనారాయణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేండ్లుగా నియంతత్వ పరిపాలన కొనసాగిస్తున్నదని, ఇక మార్పు అవసరమని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో సమాఖ్య స్ఫూర్తికి భంగం కలిగిందని, మరోసారి అధికారం ఇస్తే భారత రాజ్యాంగాన్ని కూడా తిరగరాస్తారని ప్రజల ఆందోళన చెందుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రజాస్వామ్యాన్ని రక్షించేలా తమ ఓటు హక్కును వినియోగించుకొని సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. నియంతత్వ ప్రభుత్వానికి మరొకసారి పట్టం కడితే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు గల్లంతయితాయని హెచ్చరించారు. దేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ప్రకారం బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ కేంద్ర సంస్థలలో కనీసం 8శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేయడం లేదని ఆందోళన చెందారు. అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయడానికి మోడీ ప్రభుత్వం ఇష్టపడడం లేదని దుయ్యబట్టారు. గత పదేండ్లలో దేశంలో 10లక్షల మంది పేద రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో రెండేళ్లుగా ధర్నాలు చేస్తున్నప్పటికీ రైతుల సమస్యలను పరిష్కరించలేదని తీవ్రంగా విమర్శించారు. కార్పొరేట్లకు దోచి పెట్టే విధంగా సింగరేణి బొగ్గుగనులను ప్రైవేటీకరణ పేరుతో ఉద్యోగుల పొట్ట కొట్టినారని, ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిణామ క్రమంలో శాసనసభ ఎన్నికల్లో మార్పు కోరుకున్నట్టే దేశంలో కూడా మార్పు కోరుకుంటున్నారని, అందుకోసం తెలంగాణలో 14సీట్లు గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడంలో కీలక భూమిక పోషించాలని తెలంగాణ సమాజాన్ని కోరారు. ఈ సమావేశంలో, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ సంగని మల్లేశ్వర్, బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దయాల సుధాకర్, న్యాయవాదుల జేఏసీ కన్వీనర్, గునిగంటి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ సోమ రామమూర్తి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్, బీసీ న్యాయవాదుల సంఘం నాయకులు పిల్లి కార్తీక్, దుగ్గి అచ్యుత్ కుమార్, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి బీనవేణ ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు.



మేడే సదస్సును విజయవంతం చేయాలి

ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో (నేడు) సోమవారం సాయంత్రం మూడు గంటలకు మేడే సందర్భంగా మేడే సంఘటన విజయాలు అనే అంశంపై సదస్సు జరుగుతుందని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ చికాగో నగరంలో మొదటిసారి పని గంటల విషయంలో కార్మికులు తిరుగుబాటు చేశారని, ఆ తిరుగుబాటే మేడేగా జరుపుకుంటున్నామని అన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న మేడేను నూతన కార్మికులకు తెలియజేసేలా మేడే సంఘటన విజయాలపై ఈ సదస్సు నిర్వహిస్తున్నామని రమేష్ తెలిపారు. బుధవారం జరిగే మేడేను అన్ని మైన్స్ ల పై మేడే జెండాలను ఆవిష్కరించి ఘనంగా మేడే వేడుకలను నిర్వహించాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి లు గురుజేపల్లి సుధాకర్ రెడ్డి, మధు గాని విజేందర్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్ సప్ప కష్ణమూర్తి, తాళ్ల పోషం కుడుదుల వెంకటేష్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులపై దాడులు సరికాదు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులపై దాడులు సరికాదని, అన్యాయంగా ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు చేయిస్తున్న నేషనల్ మెడికల్ కౌన్సిల్ తీరును ఖండిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్లో ఆర్ఎంపీ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఎంపీ, పీఎంపీ ద్వితీయ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ఆర్ఎంపీలు పల్లెలకు పట్టుకొమ్మలని వారి సేవలను కొనియాడారు. గ్రామాల్లో రాత్రి పగలు తేడా లేకుండా డబ్బులకు ప్రాధాన్యత ఇవ్వకుండా సేవ చేస్తున్నారని అన్నారు. కరోనా విపత్తు సమయంలో గ్రామీణ వైద్యుల సేవలు మరువలేనివన్నారు. ఆర్ఎంపీల న్యాయమైన డిమాండ్ల కొరకు సీఎం రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్ళి అసెంబ్లీలో కొట్లడుతానని హామీ ఇచ్చారు. ఆర్ఎంపీలకు శిక్షణ ఇప్పించి వైద్యం చెయ్యడానికి అర్హత పత్రాలు అందించి గ్రామ సేవకులుగా పేరు తెస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ఇల్లు లేని పేద వైద్యులకు మొదటి విడతలో ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కట్టంగూరి రామ్ నరసింహారెడ్డి, ఆర్.ఎం.పి పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ ఎన్ హరిబాబు, రాష్ట్ర చైర్మన్ నీతి రాజేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు హనుమంతరావు, ముఖ్య సలహాదారు వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటోజు వెంకటనారాయణ, నాయకులు వంగ కుమారస్వామి, బూర్గుల రాజేశ్వరరావు, నాగూర్ల సంతోష్‌రావు, రవీంద్రచారి, వెంకన్న, బెజ్జంకి రవీందర్, దొంతుల మనోహర్, రాజమౌళి, విజయకుమార్, రాజలింగం, భూపాలపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు ఏరుకొండ సాంబయ్య, చైర్మన్ లక్ష్మీనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, ప్రధాన కార్యదర్శి బాల రాజు,కోశాధికారి రమేష్, జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్ కూతురు రమణ,ఉపాధ్యక్షులు బొద్దుల సంతోష్,చేపూరి రాజేందర్, కట్ట నరసింహచారి, కుమార్‌యాదవ్, రఘుపతి, అశోక్, కిషన్, కుమార్‌గౌడ్, సత్తనపల్లి శ్రీధర్,బోయిని రాజు ఆయా మండల అధ్యక్ష కార్యదర్శులు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



కార్మికులకు లేబర్ అడ్డాలు ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో పని చేస్తున్న బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సౌకర్యార్థం లేబర్ అడ్డాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండారి లావణ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిల్డింగ్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డాలను ఏర్పాటు చేసి భవనాలు నిర్మించి ఇవ్వాలని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ స్పందించి కార్మికులకు ఇబ్బందులు పడకుండా వారికి అడ్డాలు ఏర్పాటు చేసి భవనాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. మేడే సందర్భాన్ని పురస్కరించుకొని ఘనంగా జిల్లా వ్యాప్తంగా మేడే జెండాలను ఘనంగా ఎగురవేసి వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐ టి యుసి నాయకులు వలి మహమ్మద్ ఏదుల శేఖర్ జ్యోతి బాబు సదానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదు

కేసీఆర్ అమలు చేసిన పథకాలు గ్రామాల అభివృద్ధికి నిదర్శనం
కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపిస్తే ప్రజలను మోసం చేసింది
బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ-పలిమెల



ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజా కోర్టులో పరాభవం తప్పదని ప్రజలే బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గంలోని పలిమల మండలంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌తో ఆదివారం కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మొదటగా పలిమేల మండలం పంకెన గ్రామం వద్ద నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారికి స్వాగతం పలికి పెద్దఎత్తున బైక్ ర్యాలీని నిర్వహించారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దేవుళ్లను అడ్డం పెట్టుకొని పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దొంగ ఓట్లు వేస్తుందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామ అభివద్ధికి నిదర్శనమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపిస్తే ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర చేసి మళ్లీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తున్నారని అన్నారు. మన ఊరు మనబడి, కొత్త జిల్లాలు, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు, రోడ్లు, తాగునీరు అన్ని సంక్షేమ పథకాలను కేసీఆర్ తీసుకువచ్చి తెలంగాణను ఎంతో అభివద్ధి పథంలోకి తీసుకువెళ్లారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంట పొలాలకు సాగునీరు అందక పోవడం, కరెంటు కోతలు, రైతుల ఆత్మహత్యలు, ఆటో డ్రైవర్ ల ఆత్మహత్యలు మొదలయ్యాయని విమర్శించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎంతో కషి చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు వేయమని అడగడానికి వచ్చిన సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలు ఏమయ్యాయని ఎందుకు ఇవ్వడం లేదని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రిజర్వేషన్లను వాడుకోవడానికి, వారి ఆస్తులను కాపాడుకోవడానికి మాత్రమే వివేక్ కుటుంబం రాజకీయాల్లోకి వస్తుందని కార్పొరేట్ నాయకులకు ప్రజా సమస్యలు ఏ విధంగా తెలుస్తాయని ప్రశ్నించారు. ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో సామాన్య వ్యక్తిగా, సింగరేణి కార్మికుడిగా ఎంతో రాజకీయ అనుభవం కలిగిన తనను గెలిపిస్తే ప్రభుత్వంతో పోరాడి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలిమెల మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, యూత్ అధ్యక్షుడు రవీందర్, జిల్లా యువనేత జక్కు రాకేష్, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

మహదేవ్‌పూర్ : మండలంలోని కాలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలేశ్వరం గ్రామానికి చెందిన నీలం శ్రీకాంత్ తన వీవో మొబైల్‌ఫోనును కాలేశ్వరం బస్టాండ్ ఏరియాలో పోగొట్టుకున్నారు. వెంటనే బాధితుడు కాలేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ భవానిసేన్ ఫిర్యాదును తీసుకొని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ నెంబర్ను బ్లాక్ చేసి వరంగల్‌కు చెందిన వ్యక్తి వద్ద ఫోను ఉన్నట్లు గుర్తించి ఫోను రికవరీ చేసి ఆదివారం బాధితునికి అప్పగించారు.